తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



# నష్టాల ఊబిలో వేరుశనగ సాగు రైతులు



వెంకటగిరి రూరల్, ఆగస్టు5 ప్రభాతవార్త: అన్నదాతలు అధిక వడ్డీలకు అప్పులు తేచ్చి పగలు అనకా రేయి తేడా లేకుండా ఎంతగానో కష్ట పడి శ్రమించి తీరా విక్రయించుకోనే వేరు శనగకాయులకు దరలు తగ్గి పోయినట్లు అన్నదాతలు అవేదన వ్యక్తం చేస్తు కనీసం పెట్టి పెట్టుబడులు కూడా రావంటు వాపోతు కన్నీ పర్వవతం అవుతున్నారు. వెంకటగిరి, డక్కిలి, బాలాయపల్లి మండాలల్లో సమారు వేల హెక్టర్‌లల్లో రైతులు వేరుశనగ సాగు చేస్తున్నారు. కనీసం కూలీలు ఖర్చు కూడా వచ్చే పరిస్థితులు లేవని అన్నదాతలు అంటున్నారు. ముఖ్యంగా వెంకటగిరి మండలంలోని కుర్జగుంట, మన్నెగుంట, చెలికంపాడు, కలవలపూడి. చిన్నన్నపేట,జికేపల్లి యాతలూరు గ్రామలల్లో రైతులు అధికంగా వేరుశన పంట సాగు చేస్తున్నారు.ప్రస్తుతం మార్కెట్‌లో వేరుశగ కాయులు కాయులు నాణ్యత బట్టి 1400 నుంచి 1600 రూపాయులు వరకు పలుకుతున్నాయని తెలిపారు.రంగుమారిన వేరుశనగ కాయులను మాత్రం దళారులు 900 రూపాయులు నుంచి 1100 రూపాయులు మాత్రం కోనుగోలు చేస్తున్నరని అంటున్నారు.అది కాకుండా దిగుబడి కూడా చాలా తగ్గిందని రైతులు అంటున్నారు.గత సంవత్సరం కంటే ఈ ఎడాది వేరశనగ ధరలు కూడా భారీ తగ్గండంతో రైతులు అందోళన చెందుతున్నారు.అధిక వడ్డీలకు అప్పులే చేసి కనీసం పెట్టుబడులు కూడా రాకుంటే రైతులు అప్పుల ఊబిలో కురుకోనే పోయే ఆవకాశం ఉందని రైతులు అంటున్నారు.వ్యవసాయ సాగు చేసే రైతులకు శ్రమ తప్ప అధాయాలు ఎమి రావడం లేదని అన్నదాతాలు అక్రోశిస్తున్నారు.ప్రభుత్వం వేరుశనగ సాగు చేసేన రైతులను అదుకోవాలని కోరతున్నారు.

## రేపే షార్ నుంచి ఎస్ఎస్ఎల్‌వీ డీ1..

# రాకెట్ ప్రయోగం

**- నేడు ఎంఆర్ఆర్ సమావేశం**
**- ఇస్రో ఛైర్మన్ ఆధ్వర్యంలో ప్రయోగ ఏర్పాట్లు**



శ్రీహరికోట (తడ), ఆగస్టు 5 ప్రభాతవార్త : శ్రీహరికోట నుంచి ఎస్ఎస్ఎల్‌వీ డీ1 రాకెట్‌ను ఆదివారం ఉదయం ప్రయోగిస్తున్నారు. దీనికి సంబంధించి శనివారం ఉదయం 11 గంటలకు మిషన్ రెడీనెస్ రివ్యూ సమావేశం జరుపుతున్నారు. ఈ సంసిద్ధత సమావేశంలో రాకెట్ ప్రయోగ సమయాన్ని నిర్ధారించనున్నారు. ప్రాథమికంగా ఈ ప్రయోగాన్ని ఉదయం 9.18 గంటలకు ప్రకటించి ఉన్నారు. అయితే సీనియర్ శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో కీలక నిర్ణయం తీసుకున్న తర్వాతే ఖచ్చితంగా సమయాన్ని ప్రకటిస్తారు. శనివారం నుంచే రాకెట్ ప్రయోగానికి సంబంధించి కౌంట్‌డౌన్ ప్రారంభించనున్నారు. కేవలం ఒక్క దశ మాత్రమే ద్రవ ఇంధన మోటారు అమర్చిన కారణంగా కౌంట్‌డౌన్ సమయం తక్కువగా ఉండే అవకాశముంది. శుక్రవారం ఈ రాకెట్‌కు సంబంధించిన లాంచ్ రిహార్సల్స్ వంటివి విజయవంతంగా నిర్వహించడంతో రాకెట్ ప్రయోగం ముందుగా ప్రకటించిన సమయానికే ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ షార్‌కు చేరుకొని ప్రయోగ ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. ప్రయోగ సమయంలో మాజీ ఇస్రో ఛైర్మన్లు కె.శివన్, రాధాకృష్ణన్, కిరణ్ కుమార్‌లు షార్‌లోనే ఉంటారని తెలిసింది. ఈ రాకెట్ ఒక తరహా ప్రయోగాలలో మొట్టమొదటిది కావడం వల్ల ప్రస్తుత శాస్త్రవేత్తలతో పాటు మాజీలు కూడా దృష్టి కేంద్రీకరించారు. స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో మొదటిది డెవలప్‌మెంటల్ రాకెట్ అయినందున డీ1 పేరుతో దీన్ని రూపొందించారు. ఈ కారణంగానే ఈ అభివృద్ధి కారక రాకెట్‌లో మన దేశీయ ఉపగ్రహాలు మాత్రమే ప్రయోగిస్తున్నారు. ఇది విజయవంతమైన తర్వాత సిరీస్‌లో ప్రయోగించే ఎస్ఎస్ఎల్‌వీ రాకెట్లలో విదేశీ ఉపగ్రహాలను కూడా ప్రయోగించి కమర్షియల్ లాభాలను ఆర్జించే అవకాశం ఉంది. ఇస్రో ఇటీవల ఎన్ఎస్ఐఎల్ సౌజన్యంతో ఉపగ్రహాల ప్రయోగాలను చేపడుతోంది. ప్రస్తుత ఎస్ఎస్ఎల్‌వీ ప్రయోగం కూడా ఎన్ఎస్ఐఎల్ సహకారంతోనే నిర్వహిస్తున్నట్లు తెలిసింది. ఈ రాకెట్‌లో భూపరిశీలన ఉపగ్రహం ఈవోఎస్-02తో పాటు ఆజాది శాట్ ఉపగ్రహం కూడా ప్రయోగిస్తున్నారు.

**భయపెడుతున్న వాతావరణం**

శ్రీహరికోట సమీప ప్రాంతంలో ఆకాశం మేఘావృతమై వాతావరణం భయపెడుతోంది. రాకెట్ ప్రయోగానికి ముందు వర్షం కూడా జల్లులు జల్లులుగా కురుస్తోంది. అయితే రాకెట్‌కు వర్షం ఇబ్బంది లేకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు సమాచారం. ఉరుములు మెరుపులు లేకుండా జోరున వర్షం కురిసినప్పటికీ ప్రయోగానికి ఆటంకం ఉండదని, వాటర్ ప్రూఫ్‌తో పటిష్టమైన జాగ్రత్తలు తీసుకొని మొదటి ప్రయోగ వేదికపై ప్రయగ ఏర్పాట్లను జాగ్రత్తగా చేస్తున్నారని షార్ వర్గాలు అంటున్నాయి. సిరీస్‌లో మొదటి ప్రయోగం ప్రతిసారి శాస్త్రవేత్తలను చికాకు పరుస్తున్న సంఘటనలను కొందరు ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నారు. ఎస్ఎల్‌వీ, ఏఎస్ఎల్‌వీ, పీఎస్ఎల్‌వీ, జీఎస్ఎల్‌వీ రాకెట్ల సిరీస్‌లో మొదటి ప్రయోగాలు వైఫల్యం చెందడంతో ఎస్ఎస్ఎల్‌వీ రాకెట్ ప్రయోగంపై కూడా ఇటువంటి వాతావరణం మధ్య జరపడాన్ని చర్చించుకుంటున్నారు.

# అత్యంత వైభవంగా 'వరలక్ష్మీవ్రతం'!

## -మహిళలతో కిటకిటలాడిన ఆస్థానమండపం

తిరుచానూరు,ఆగస్టు 5 ప్రభాతవార్త: తిరుచానూరు శ్రీ పద్మావతీ అమ్మవారి ఆలయ ఆస్థాన మండపంలో శుక్రవారం 'వరలక్ష్మీ వ్రతం'





అత్యంత వైభవంగా జరిగింది.ఆస్థాన మండపం అలంకరణకు రెండు టన్నుల సాంప్రదాయ పుష్పాలు,25 వేల కట్ ఫ్లవర్స్, తమలపాకులు, ద్రాక్ష,యాపిల్, బత్తాయి, పైనాపిల్ పళ్లతో 15 మంది సిబ్బంది మూడు రోజుల పాటు శ్రమించి సర్వాంగ సుందరంగా అలంకరించారు.వరలక్ష్మీవ్రతం సందర్భంగా అమ్మవారిని సుప్రభాతంతో మేల్కొలిపి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అమ్మవారిని బంగారు చీరతో విశేష అలంకరణలో భక్తులకు దర్శనం కల్పించారు.అనంతరం అమ్మవారి ఉత్సవమూర్తిని ఆస్థానమండపానికి వేంచేపు చేసి పద్మపీఠంపై ఆశీనులు చేశారు.ఈ సందర్భంగా విష్వక్సేనారాధన, పుణ్యాహావచనం,కళశ స్థాపన,అమ్మవారి ఆరాధన, అంగపూజ, లక్ష్మిసహస్రనామార్చన, అష్టోత్తర శతనామావళి నిర్వహించారు.అమ్మవారిని సాంప్రదాయ పుష్పాలతో అలాగే తొమ్మిది గ్రంథులతో ఆరాధించారు పాంచరాత్ర ఆగమ సలహాదారు శ్రీనివాసాచార్యులు వరలక్ష్మీవ్రతం విశిష్టతను ఆచరించవలసిన విధానాన్ని వివరించారు.తరువాత 12 రకాల వివిధ నైవేద్యాలను అమ్మవారికి నివేదించారు.అనంతరం మహామంగళ హారతితో వైభవంగా వరలక్ష్మీవ్రతం ముగిసింది.ఈ కార్యక్రమంలో వేలాదిగా మహిళలు పాల్గొనడం విశేషం.సాయంత్రం స్వర్ణరథంపై శ్రీ పద్మావతీ అమ్మవారు ఆశీనులయ్యి ఆలయ నాలుగు మాడవీధులలో విహరించి భక్తులను కటాక్షించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కర్పూర నీరాజనాలు అమ్మవారికి సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి,టిటిడి బోర్డు సభ్యుడు పోకల అశోక్‌కుమార్,జేఈఓ వీరబ్రహ్మం, సివిఎస్ఓ నరసింహ కిషోర్,ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం,ఏఈఓ ప్రభాకర్‌రెడ్డి,విజిఓ మనోహర్‌రెడ్డి,ఏవిఎస్ఓ శైలేంద్రబాబు,విఐ సురేష్,సూపరింటెండెంట్లు శేషగిరి, మధుసూధన్, టెంపుల్ ఇన్స్‌పెక్టర్లు దామోదరం, ప్రసాద్,అర్చకులు బాబుస్వామి,శ్రీచరణ్ స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# వీఏఏల పనితీరు మెరుగుపరచుకోవాలి

**- జిల్లా వ్యవసాయ అధికారిణి దొరసాని**

చిట్టమూరు, ఆగస్టు 5, ప్రభాత వార్త: వీఏఏలందరూ తమ పనితీరు మెరుగు పరచుకుని రైతులకు మరింత దగ్గరగా సేవలందించేలా ముందుకు సాగాలని తిరుపతి జిల్లా వ్యవసాయ అధికారిణి దొరసాని సూచించారు. శుక్రవారం చిట్టమూరు మండలంలో పర్యటించిన ఆమె వీఏఏలతో సమావేశమై పలు రికార్డులను తనిఖీ చేశారు. ముందుగా అరవపాళెం రైతు భరోసా కేంద్రంలో ఏడీఏ హైమావతి, వ్యవసాయ అధికారి సుచేంద్రప్రసాద్‌తో కలిసి సందర్శించి పలు రికార్డులు తనిఖీ చేశారు. స్థానిక వ్యవసాయ సహాయకులు సునందతో మాట్లాడుతూ రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారికి సేవలందిం చాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ఈ నెల 10వ తేదీ లోపు పీఎం కిసాన్ కొరకు రైతులు ఈకేవైసీ నమోదు చేసుకునేలా వీఏఏలు కృషి చేయాలని సూచించారు. చిట్టమూరు మండలం పరిధిలో 6203కు గాను 3137 మంది మాత్రమే ఈకేవైసీ నమోదు చేయించుకున్నారని, మిగిలిన 3066 మంది ఈకేవైసీ చేయించుకునేలా ఆయా రైతు భరోసా కేంద్రాల వ్యవసాయ సహాయకులు కృషి చేయాలని సూచించారు. రైతులు అందుబాటులో లేకపోతే ఓటిపి ద్వారా ఈకేవైసీ నమోదు చేసుకునే వెసలుబాటును ప్రభుత్వం కల్పించిందన్నారు. రైతు భరోసా కేంద్ర పరిధిలో ఉండాల్సిన అన్ని రికార్డులు సక్రమంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. అలాగే ఈ క్రాప్ నమోదును త్వరితగతిన పూర్తయ్యేలా వీఏఏలు వీఆర్వోలతో కలిసి ముందుకు సాగాలన్నారు.



**ఐసీసీ సెంటర్లను ఉపయోగించుకోండి: ఏడీఏ ధనుంజయరెడ్డి**

గన్నవరంలో రైతుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కాల్ సెంటర్‌ను రైతులందరూ ఉపయోగించు కునేలా వీఏఏలు పని చేయాలని తెలిపారు. ముఖ్యంగా రైతులకు పలు సాంకేతికపరమైన సలహాలు, సూచనలు అందించేందుకే ఈ కాల్ సెంటర్‌ను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా కొత్త వరి వంగడాలతో పాటు పంటలకు సోకుతున్న వివిధ రకాల తెగుళ్లు, సాగు పద్ధతులపై రైతులకు మరింత అవగాహన కల్పించేందుకు ఈ కాల్ సెంటర్లు ఎంతగానో దోహదపడతాయన్నారు. అలాగే పంటకోత ప్రయోగాలు నిర్వహణలో వీఏఏలు నిక్కచ్చిగా వ్యవహరించాలని, కౌలురైతు కార్డులను కూడా అర్హులైన రైతులకు పంపిణీ చేయడం ద్వారా వారికి ప్రభుత్వపరమైన బెనిఫిట్స్ అందుతాయన్నారు. అలాగే రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు విక్రయాలు జరుపుతున్న ఎరువులు, విత్తనాల విక్రయాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు అమ్మిన నగదును ఎప్పటికప్పుడు బ్యాంకు ద్వారా డిపాజిట్ చేయాలన్నారు. అనంతరం చిట్టమూరు మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రంలో వీఏఏలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏవో గాయత్రి, ఏడీఏలు హైమావతి, స్థానిక వ్యవసాయ అధికారి సుచేంద్రప్రసాద్‌తో పాటు 12 రైతు భరోసా కేంద్రాల వీఏఏలు ఉన్నారు.

# తెలుగు రాష్ట్రం పరువు తీసిన వైకాపా ఎంపి



ఎంపి చేసిన పనికి సిగ్గుచేటంటూ తలవంచుకుని నిరసన తెలుపుతున్న దేశం నాయకులు

శ్రీకాళహస్తి, ఆగస్టు 5 ప్రభాతవార్త : డిల్లీలో తెలుగురాష్ట్రం పరువుతీసిన వైకాపా ఎంపి గోరంట్ల మాధవ్‌ను వెంటే ఎంపి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ తెలుగుదేశంపార్టీ నాయకులు శుక్రవారం పార్టీ కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశం పట్టణ అధ్యక్షుడు విజయకుమార్ సారధ్యంలో తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమానికి రాష్ట్ర తెలుగుదేశంపార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, నాయకులు నరసింహయాదవ్, నెలవలసుబ్రమణ్యం, కురుగొండరామకృష్ణ, పాశం సునీల్‌కుమార్ రాష్ట్ర కార్యదర్శులు గాలిచలపతినాయుడు, రెడ్డివారి గురవారెడ్డి, దశరధాచారిలు హాజరయ్యారు. ఈసందర్భంగా టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ వైకాపా ఎంపిగా ఉన్న గోరంట్లమాధవ్‌ను వెంటనే పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దుచేయాలని ఆంధ్రులు గౌరవానికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన ఎంపిని వెంటనే తొలగించి క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్టుచేయాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో టిటిడిలో ఉన్న ఎస్వీబిసి ఛైర్మన్‌గా వ్యవహరించిన పృద్వీరాజ్ సాక్షాత్తు తెలిసీ, తెలియని వారిని మంత్రులుగా పెట్టుకున్నారని విమర్శించారని గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి రోల్‌మోడల్ వంటిదని కానీ నేడు జగన్‌రెడ్డి పాలనలో బీహార్‌రాష్ట్రంలా మారిందన్నారు. అవినీతి అక్రమాలను నిలయంగా మారుతూ ఎంఎల్‌ఏలు దోచుకుంటున్నారన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అవినీతి చక్రవర్తిగా చరిత్రలో నిలచిపోతారన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జలసుధీర్‌రెడ్డి మాట్లాడుతూ బాధ్యతగల పదవిలో ఉండి అసభ్యంగా ప్రవర్తించడం సిగ్గుచేటన్నారు. గోరంట్ల రాసలీలలు సోషల్‌మీడియాలో చక్కర్లు కొడుతోందని అయినా వారి సలహాదారులు రామకృష్ణారెడ్డి ఇవి నిజమాకాదా అనే పరిశీలన చేస్తున్నామనడం వారి విజ్ఞతకు నిదర్శనం అన్నారు. లోక్‌సభ స్పీకర్ తన విచక్షణాధికారాలను ఉపయోగించి వెంటనే ఎంపి గోరంట్లమాధవ్‌ను పార్లమెంటు నుంచి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. తిరుపతి పార్లమెంటు తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు నరసింహయాదవ్ మాట్లాడుతూ మహిళలకు ఆస్తిలో సమానహక్కు తెలుగుదేశంపార్టీ ఇస్తే ఇప్పుడు వైసిపి మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని తెలిపారు. అనంతరం ఎంపి చేసిన సిగ్గుచేటుపనికి తలవంచుకుని మౌనం వహించారు. సమావేశంలో రాష్ట్ర తెలుగుదేశంపార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, శ్రీకాళహస్తి మలిశెట్టి వెంకటేశ్వర్లు, నాయకులు నరసింహయాదవ్, నెలవలసుబ్రమణ్యం, కురుగొండరామకృష్ణ, పాశం సునీల్ కుమార్ రాష్ట్ర కార్యదర్శులు గాలిచలపతినాయుడు, రెడ్డివారిగురవారెడ్డి, దశరధాచారిలు, తిరుపతి పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు చక్రాల.ఉష, చెంచయ్యనాయుడు, విజయకుమార్‌నాయుడు, పోలూరు శ్రీనివాసులురెడ్డి, మురళీనాయుడు, పొన్నారావు, మిన్నల్‌రవి, జిలానీబాష, సుబ్బయ్య, గోపినాథ్, బాలాజీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రామ్ లక్ష్మణ్ దాస్ వచ్చాడోచ్!

**- హాథీరాంజీ మఠం భూములను కాపాడేందుకు - కబ్జా, అక్రమణలు, కొనుగోళ్ళపై కన్నెర్ర**
**- పన్ను, బాడుగులు వసూళ్ళ,స్వాధీనాలపై కసరత్తు- హైకోర్టును ఆశ్రయించే అవకాశం**




తిరుపతి కలెక్టరేట్, ప్రభాతవార్త : హాథీరాంజీ బాబా శిష్యుల్లో ప్రధాన శిష్యుడైన రామ్ లక్ష్మణ్ దాస్ తిరుపతికి వచ్చేడోచ్.! నార్త్ ఇండియా బ్రహ్మతంత్ర మఠానికి చెందిన ఈ శిష్యుడు ఏపీ, తమిళనాడు, కర్నాటక, ఇతర రాష్ట్రాల్లో ప్రధానంగా ఎక్కువ మొత్తంలో తిరుపతిలో అక్రమణలకు గురైన హాథీరాంజీ మఠం భూములను కాపాడేందుకు, మఠం భూములను ఆక్రమించుకున్న, కొనిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు ఇప్పటికే కసరత్తు మొదలు పెట్టినట్లు సమాచారం అందుతోంది. మఠం భూములను ఆక్రమించుకున్న, కొనిన, ఆక్రమణ దారులపై ప్రధాన శిష్యుడు కన్నెర్ర చేస్తున్నట్లు తెలుస్తోంది. మఠం భూములను ఆక్రమించుకున్న, కొనిన వారిని ఎన్ని ఏళ్ళు గడిచినా వదిలే ప్రసక్తి లేదని, ఒక వేళ మఠం భూముల్లో ఆక్రమంగా ఇండ్లు కట్టుకున్న వారి నుంచి ఆ ఇండ్ల నుంచి బాడుగలు వసూళ్ళు చేసేందుకు హైకోర్టులో పిటిషన్లు వేసే అవకాశం ఉన్నట్లు సమాచారం అందుతోంది. ప్రధానంగా బైరాగిపట్టెడ, లింగేశ్వర నగర్, సాయినగర్, ఇతర ప్రాంతాల్లో మఠం భూములు పెద్ద ఎత్తున ఆక్రమణకు గురైనట్లు గుర్తించినట్లు తెలుస్తోంది. ఈ ఆక్రమణలపై ఇప్పటికే కొంత మంది సాధువులు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, సహచర బృందంతో చర్చించినట్లు తెలుస్తోంది. మఠం భూముల ఆక్రమణలపై హైకోర్టును ఆశ్రయించి మఠానికి చెందిన భూములను స్వాధీనం చేసుకోవడమా..? లేకుంటే మఠం భూముల్లో నిర్మించి ఇండ్ల నుంచి బాడుగలు వసూళ్ళు చేయడమా...? లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకోవడమా అనేది హైకోర్టు స్పందనపై ఆధారపడి ఉంటుందని రామ్ లక్ష్మణ్ దాస్ దాస్‌కు సంబంధించిన ఓ శిష్యుడు నుంచి అందిన సమాచారం. దీంతో ఇప్పటికే మఠం హాథీరాంజీ మఠం భూములను ఆక్రమించుకున్న ఆక్రమణదారుల గుండెల్లో రైళ్ళు పరుగెత్తుతున్నట్లు తెలుస్తోంది.

# సామాన్యులు బ్రతుకు బండిని లాగేదెట్టా?

**-పెంచిన నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలి -కేంద్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ నేతల డిమాండ్**



తిరుపతి ప్రెస్‌క్లబ్,ఆగస్టు 5 ప్రభాతవార్త: ఈ బిజెపి ప్రభుత్వం వచ్చిన నాటి నుండి నెలకోసారి నిత్యవసర వస్తువులు ధరలు పెంచుకుంటూ పోతోంది. అలాంటప్పుడు సామాన్య ప్రజలు ఏ విధంగా బ్రతుకు బండిని లాగాలని కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు, ఏఐసిసి సభ్యురాలు కె.ప్రమీలమ్మ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.శుక్రవారం స్థానిక ఆర్‌డిఓ కార్యాలయం వద్ద పిసిసి రాష్ట్ర అధ్యక్షుడు డా॥సాకే శైలజానాథ్ ఆదేశాల మేరకు నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాంగాటి గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రమీలమ్మ మాట్లాడుతూ గతంలో 350 రూ॥లు ఉన్న గ్యాస్ బండ ధర నేడు 11వందల రూ॥లు అయిందన్నారు.గతంలో పెట్రోలు 70 రూ॥లు,డీజిల్ 55 రూ॥లు ఉంటే నేడు పెట్రోల్ 112,డీజిల్ 100 రూ॥లు అన్నారు.ఇలా అన్నింటిపై ధరలు పెంచి పేద,మధ్య తరగతి ప్రజల నడ్డి విరుస్తోందని కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు.తాను గతంలో నెలకు 3 వేల రూ॥లకు ఇంటి సరుకులు కొంటే అవి నేడు 6 నుండి 7 వేల రూ॥లకు పెరిగిందన్నారు.అనంతరం మాంగాటి గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో నిత్యవసర వస్తువుల ధరలు పెంచింది చాలదన్నట్లు మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్లు అన్న చందంగా జిఎస్టీ తీసుకొచ్చిందని దుయ్యబట్టారు. 'ఒకటే దేశం ఒకటే పన్ను' అని ప్రజలను ఏమార్చినా,వాస్తవానికి కేంద్ర పన్ను,రాష్ట్ర పన్ను కలిపి ప్రజల నుండి వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.తక్షణం పెంచిన ధరలను తగ్గించాలని పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు నినాదాలు చేశారు.అనంతరం నేతలు ఆర్డీఓ కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందచేశారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు తమటం వెంకట నరసింహులు, ఏఐయు డబ్ల్యూసి అధ్యక్షుడు పోతల భాస్కర్,ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి జెన్నే మల్లికార్జున్, జిల్లా ఉపాధ్యక్షుడు డి.రమేష్‌బాబు, నగర ప్రధాన కార్యదర్శి ప్రేమ్‌సాగర్, ఉపాధ్యక్షుడు పి.పార్థసారథి,మహిళా సెక్రటరీ సుప్రజ,గోపిగౌడ్‌లు పాల్గొన్నారు.



శ్రీహరికోట నుంచి ఎస్ఎస్ఎల్‌వీ డీ1 రాకెట్‌ను ఆదివారం ఉదయం ప్రయోగించనున్న నేపథ్యంలో శుక్రవారం సూళ్ళూరుపేటలోని శ్రీ చెంగాళమ్మ ఆలయంలో రాకెట్ విజయం కోసం పూజలు చేసి అనంతర మాట్లాడుతున్న ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాకెట్ లాంచ్‌కి సంబంధించిన అన్ని రిహార్సల్స్ పూర్తి అయ్యాయని, ఇక ప్రయోగించడమే తరువాయి అన్నారు. ఈ ప్రయోగం విజయవంతం అవుందని తెలిపారు.

ప్రభాతవార్త -శ్రీహరికోట (తడ)

## చౌకబియ్యం అక్రమాలపై...

# విజిలెన్స్‌ఎన్‌ఫోర్స్‌మెంట్ మెరుపు దాడులు




తిరుపతి,ఆగస్టు 5ప్రభాతవార్త: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదప్రజలకు పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం (చౌకబియ్యం)దొడ్డిదారిన అక్రమంగా తరలిస్తుండటంతో అందిన సమాచారంతో తిరుపతి విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు శుక్రవారం పలు ప్రాంతాల్లో మెరుపుదాడులు చేశారు. ఈ దాడుల్లో భారీగా అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం బస్తాలను పట్టుకున్నారు. విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిజి శంఖబ్రతబాగ్చి ఆదేశాల మేరకు తిరుపతి విజిలెన్స్ అదనపు ఎస్పీ కె.ఈశ్వర్‌రెడ్డి, డిఎస్పీ మల్లీశ్వరరెడ్డి, సిఐలు వెంకటరవి, మల్లికార్జునరావు,. సిబ్బందితో మెరుపు దాడులు చేశారు. ఈ దాడుల్లో చిత్తూరుజిల్లా గంగాధర నెల్లూరులో 3లారీలతో సహా 20టన్నుల రేషన్ బియ్యం, తిరుపతి జిల్లా కెబివిపురంలో 2లారీలతో సహా 13టన్నుల రేషన్‌బియ్యం, పిచ్చాటూరులో ఆటోతోబాటు ఇంట్లో దాచిన 10టన్నుల పిడిఎస్ బియ్యం. గాజులమండ్యం వద్ద లారీలో 20టన్నుల బియ్యం స్వాధీనం చేసుకున్నారు. ముద్దాయిలను పోలీసులకు అప్పగించామన్నారు. ఎక్కడైనా ఎవరైనా ప్రజలకు ఇచ్చే చౌకబియ్యం అక్రమంగా నిల్వచేసి రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అదనపు ఎస్పీ ఈశ్వర్‌రెడ్డి తెలిపారు.

# అధిక ధరలతో పేదల నడ్డి విరుస్తున్నారు

- డిసిసి అధ్యక్షుడు డా॥ బిఆర్ సురేష్‌బాబు

కుప్పం, ఆగస్టు 5 ప్రభాతవార్త :



నిత్యావసరాలు, పెట్రోల్, డీజిల్ అధిక ధరలతో పేద ప్రజల నడ్డిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విరుస్తున్నాయని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డా॥ బిఆర్ సురేష్‌బాబు పేర్కొన్నారు. శుక్రవారం ఎపిసిసి ఆదేశాలతో కుప్పంలో కేంద్రం తీరుకు నిరసనగా రైతులు, ఆటో డ్రైవర్లు, మహిళలతో నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎనిమిదేళ్లుగా భాజపా పాలనలో రైతులు, మహిళలు, దళితులు, వ్యాపారులు, కూలీ వర్గాలు ఆవేదనకు గురవుతున్నారన్నారు. నిత్యం వంటగ్యాస్, నిత్యావసరాలు, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుతున్నారన్నారు. ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ ఒక్కటే పోరాటం చేస్తోందన్నారు. 2024లో ప్రతి ఓటరు కాంగ్రెస్‌కు ఓటు వేసి ప్రధానిగా రాహుల్ గాంధీని ఎన్నుకోవాలని కోరారు. కార్యక్రమంలోనేతలువెంకటరమణబాబు, జయరాం, రాజారాం, వెంక టేష్, పళని, ఇమ్రాన్, మురుగన్, ప్రమోద్, బాలాజీతదితరులు పాల్గొన్నారు.

## ఎంపి గోరంట్ల మాధవ్‌పై చర్యలు చేపట్టాలి : మాజీ ఎమ్మెల్సీ

శాంతిపురం, ఆగస్టు 5 ప్రభాతవార్త :

వైకాపా ఎంపి గోరంట్ల మాధవ్‌పై చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు ప్రకటనలో డిమాండ్ చేశారు. వైకాపా నేతల వికృత చేష్టలను ప్రజలు గమనిస్తున్నా రన్నారు. మీడియా, ప్రతిపక్షాలు, తెదేపా వర్గీయులపై వైకాపా నేతలు అచ్చోసిన ఆంబోతుల్లా రెచ్చిపోతున్నారనా న్నరు. గతంలో అసెంబ్లీ సాక్షిగా అనిల్‌కుమార్ జిప్ విప్పి చూపితే అవంతి శ్రీనివాస్, అంబటి రాంబాబులు మహిళలతో అసభ్యంగా వ్యవహరించారన్నారు. రాష్ట్రంలో క్లబ్బులు, కోళ్ల పందేలు, పేకాట, కేసినోలు నడిపినా ఎవరూ నోరు మెదపకూడదా అని ప్రశ్నించారు. ఎన్టీఆర్ కుమార్తె మృతిపై శవరాజకీయాలు చేయడం వైకాపా నేతలకే చెల్లించాదన్నారు. పోలీసులు శాంతిభద్రతలు గాలికి వదిలేసి వైకాపాకు కొమ్ము కాస్తున్నారని ఆరోపించారు.

## లాటరీ టికెట్ల విక్రేతలు అరెస్ట్

కుప్పం, ఆగస్టు 5 ప్రభాతవార్త :

కుప్పం పట్టణంలో నిషేధిత లాటరీ టికెట్లు, గుట్కాలను విక్రయిస్తున్న నలుగురిని అరెస్ట్ చేసినట్లు అర్బన్ సిఐ శ్రీధర్, ఎస్సై శివకుమార్ తెలిపారు. శుక్రవారం కుప్పం పట్టణంలో అక్రమంగా గుట్కా విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులతో పాటు లాటరీ టికెట్లు విక్రయిస్తున్న మరో వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. యాభైవేల విలువ చేసే గుట్కా ప్యాకెట్లు, ఆరువేల విలువ కలిగిన లాటరీ టికెట్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా గుట్కా, లాటరీ విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఘనంగా శ్రీవరలక్ష్మీదేవి వ్రతం

పుంగనూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త :



పండుగలకు ఆలవాలమైన శ్రావణమాసంలో రెండవ శుక్రవారం నాడు ప్రజలు శ్రీవరలక్ష్మీదేవి వ్రతాన్ని భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా పట్టణంలోని వైష్ణవాలయాలలో శ్రీదేవిని కొలువుచేసి ఆమెకు వ్రతాన్ని నిర్వహించారు. శ్రీవైష్ణవ సాంప్రదాయంలో పాంచరాత్రాగమనంలో శ్రీవరలక్ష్మీదేవి వ్రతాన్ని నిర్వహించుకునే అన్నిరకాల విధానాలు సామాజిక మాధ్యమంలో అందుబాటులోనికి వచ్చి ఉండడంతో కులాలతో సంబంధం లేకుండా అధికశాతం కుటుంబాల ప్రజలు తమ ఇండ్లలో శ్రీవరలక్ష్మి అమ్మవారిని నిలిపి పూజలు చేశారు.

## మోటారు సైకిల్ డీకొని వ్యక్తి దుర్మరణం

తవణంపల్లె, ఆగస్టు 5 ప్రభాతవార్త:

మోటారు సైకి ల్ డీకొని రోడ్డు పక్కన నిలబడి వున్న వ్యక్తి దుర్మణం పాలైన సంఘటన మండలంలోని అరగొండ-చిత్తూరు రహదారిలోని దిగువమాఘం వద్ద శుక్రవారం ఉదయం జరిగింది. పోలీసుల కథనం మేరకు వివరాలిలావున్నాయి. దిగువమాఘం గ్రామానికి చెందిన వి.వాసుదేవ నాయుడు(48) అనే వ్యక్తి వీర్లగుడిపల్లె రోడ్డు సర్కిల్ వద్ద రోడ్డు పక్కన నిలబడి వుండగా అరగొండ పంచాయతీ పైమాఘం గ్రామానికి చెందిన ఎస్.లీలాప్రసాద్ అనే వ్యక్తి మోటారు సైకిల్‌పై చిత్తూరు వైపు వెళుతూ వేగంగా డీకొన్నాడు. దీనితో వాసుదేవనాయుడుకు తీవ్రగాయాలై అక్కడిక్కడే మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## పెండింగ్ బిల్లులు విడుదలకు చర్యలు

చిత్తూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త:

జిల్లాలో పెండింగ్‌లో ఎఫ్‌డీఆర్, వాటర్ ట్రాన్స్‌పోర్ట్, వాటర్‌షెడ్, సీసీ రోడ్ల బిల్లుల చెల్లింపుకు చర్యలు తీసుకోవాలని జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు సీఎం జగన్‌ను కోరారు. అమరావతిలో గురువారం సీఎం జగన్ అధ్యక్షతన జరిగిన కుప్పం నియోజకవర్గ అభివృద్ధి సమీక్షా సమావేశంకు జిల్లా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో పాటు జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు కుప్పం నియోజవర్గ వైకాపా నాయకులు పాల్గొన్నారు. ఈసమావేశం అనంతరం జడ్పీ ఛైర్మన్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో కలసి సీఎం జగన్ ప్రత్యేకంగా కలిశారు. ఈసందర్భంగా జడ్పీ ఛైర్మన్ జిల్లాలో వివిధ పథకాలు, కార్యక్రమాలకు సంభందించి పెండింగ్ బిల్లులు అత్యధికంగా వుందని వీటిని సత్వరం చెల్లించాలని కోరారు.

## అర్ధగిరిలో వైభవంగా వరలక్ష్మీవ్రతం

తవణంపల్లె, ఆగస్టు 5 ప్రభాతవార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రమైన అర్ధగిరి శ్రీవీరాంజనేయస్వామివారి ఆలయంలో శ్రావణ శుక్రవారం వరలక్ష్మీవ్ర తంను శాస్త్రోక్తంగా అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈమేరకు ఆలయంలోని మహామండపంలో అర్చకులు ఈవ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అర్చకులు లక్ష్మీదేవి ప్రతిమను ప్రతిష్టించి అలంకరించి శాస్త్రోక్తంగా వ్రతాన్ని ఆచరించి శ్రీవరలక్ష్మీ వ్రతం కథ మహత్యమును భక్తులకు వివరించి తీర్థ,ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈఓ వెంకట సుబ్బారెడ్డి, సిబ్బంది, అరగొండ పరిసర గ్రామాలకు చెందిన మహిళా భక్తులు పాల్గొన్నారు.

**తవణంపల్లెలో...** వరలక్ష్మీవ్రతం పండుగ పర్వదినాన్ని మండలంలోని మహిళలు శుక్రవారం సంప్రదాయబద్ధంగా అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. శ్రావణమాసంలో శుక్రవారం వచ్చే వరలక్ష్మీవ్రతంను మండలంలోని మహిళలు అత్యంత ఘనంగా జరుపుకున్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుల త్యాగం మరువలేనిది

చిత్తూరురూరల్, ఆగస్టు 5 ప్రభాతవార్త :



బ్రిటీష్ దాస్య శృంఖలాల నుంచి భారతజాతి విముక్తి కోసం పోరాటం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగం మరువలేనిదని పివికెయన్ ప్రభుత్వ కళాశాల అకడమిక్ కోఆర్డినేటర్ డా. మోహన్‌బెహరా పేర్కొన్నారు. స్థానిక పివికెయన్ ప్రభుత్వ కళాశాలలో ఆజాదీకా అమృత మహోత్స వాల్లో భాగంగా కళాశాల కల్చరల్ కోఆర్డినేటర్ డా. బెనజీర్ ఆధ్వర్యంలో పేట్రియాటిక్ డ్రామా, మోనో యాక్షన్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయనిర్ణేతలుగా డా.శశికళ, డా.మాసులామణి, డా. భానుప్రకాష్ వ్యవహరించగా కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సీవర్గీకరణపై అన్ని పార్టీలు మోసగిస్తున్నాయి

కుప్పం, ఆగస్టు 5 ప్రభాతవార్త :



ఎస్సీ వర్గీకరణకు భాజపాతో పాటు అన్ని పార్టీలు మోసగిస్తున్నాయని ఎంఎస్‌పి నేతలు దేవరాజ్, రాజ్‌కుమార్ పేర్కొన్నారు. వర్గీకరణ కోరుతూ కుప్పంలో చేపట్టిన రిలే దీక్షలు 11వ రోజు కొనసాగాయి. కార్యక్రమంలో నేతలు మురుగేష్, రవీంద్ర, కిరణ్‌కుమార్, ప్రేమ్‌కుమార్, గౌతమ్, సతీష్, వెంకటేష్ పాల్గొన్నారు.

## ఈనెల14న కుప్పంలో మాలమహానాడు సభ

కుప్పంరూరల్, ఆగస్టు 5 ప్రభాతవార్త :



కుప్పంలో ఈనెల 14వతేది జిల్లా మాలమహానాడు సభ నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు డా॥ యమలా సుదర్శన్ పేర్కొన్నారు. శుక్రవారం కుప్పం ఎన్జీఓ భవనంలో జరిగిన సమావేశంలోఆయనమాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర నేతలు అశోర్, శ్యామ్, రాష్ట్రమాలమహానాడుకన్వీనర్‌కె.కన్నన్, జిల్లా కమిటీ సభ్యులుకందస్వామి, జిల్లానేతలురాజు, విజయ్, కృష్ణమూర్తి, లోకేష్, సంపంగి, సుబ్బు, గోపిపాల్గొన్నా రు.

## మైక్రోజీరాక్స్‌తో పట్టుబడిన విద్యార్థి డీబార్

పుంగనూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త :

ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీలో పరీక్షలలో భాగంగా శుక్రవారం జరిగిన బాటనీ 1 పరీక్షలో కాపీకు పాల్పడుతున్న ఒక విద్యార్థిని డీబార్ చేసినట్లు బసవరాజ ప్రభుత్వ జూనియర్ కళాశాల ముఖ్యపరీక్షా కార్యనిర్వహణాధికారి తాళంబేడు సాయిశంకర్‌రెడ్డి తెలిపారు. పట్టణానికి చెందిన ఒక ప్రైవేట్ జూనియర్ కళాశాల విద్యార్థి మైక్రోజీరాక్స్ చేసిన సమాధానాన్ని చూచి రాస్తుండగా గమనించిన ఇన్విజిలేటర్ అతని వద్దతనిఖీచేయగామైక్రోజీరాక్స్ లులభించాయన్నారు. వెంటనే అతడిని డీబార్ చేస్తూ ఆదేశాలిచ్చామన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## భక్తి శ్రద్ధలతో వరలక్ష్మి వ్రతం



సదుం, ఆగస్టు 5 ప్రభాతవార్త :

మండలంలోని పలు చోట్ల శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని భక్తి శ్రద్ధలతో ఆచరించారు. జాంద్రపేటలోని శ్రీచౌడేశ్వరీ అమ్మవారి ఆలయంలోను, కొత్తపల్లె శ్రీవెంకటేశ్వరస్వామివారిఆలయంలోనువరలక్ష్మివ్రతాన్నిమహిళలు నిర్వహించారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించాలి

యర్రావారిపాలెం, ఆగస్టు 5 ప్రభాతవార్త :



మండల పరిదిలోని యర్రావారిపాలెం ఎస్టీ కాలనీ లో తాగునీటి సమస్యను పరిష్కరించాలని తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ అద్యక్షుడు కుంభానాగరాజ కోరారు. శుక్రవారం ఆయన ఆకాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఖాళీ బిందెలతో కనపడి సమస్యనుతెలిపారు. ప్రస్తుతం వర్షం వల్ల ఇళ్లపైకప్పుల నుంచి పడుతున్న నీటిని వాడుకుంటున్నామని మహిళలు చెప్పారు. అధికారులు వెంటనే తాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## బడబల్ల బంక ప్రాజెక్టు పనుల తనిఖీ

రొంపిచెర్ల, ఆగస్టు 5 ప్రభాతవార్త :



మండల పరిదిలోని పెద్దగొట్టిగల్లు పంచాయతీలో రూ.15కోట్లతో జరుగుతున్న బండబల్లవంక ప్రాజెక్టు పనులను చిత్తూరు ఆర్‌డీఓ రేణుక శుక్రవారం తనిఖీ చేశారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం వలన రొంపిచెర్ల మండలంలో 180 ఎకరాలు, పులిచెర్ల మండలంలో 40 ఎకరాలు ముంపునకు గురి అవుతున్నాయని తహశీల్దారు మురాఫావలి ఆర్‌డీవోకు వివరించారు. కార్యక్రమంలో ఆర్ఐ అబ్దు ల్ ఖాధిర్, వీఆర్వో ముబారక్, సర్వేయర్‌లు సులోచన, మానస తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం

చౌడేపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త



వరలక్ష్మీ వ్రత పర్వదినాన్ని పురష్కరించుకొని మండలంలోని మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. శ్రావణమాసం శుక్రవారం అమ్మవార్ల ఆలయాల్లో కోవిడ్ నిబంధనలు పాటిస్తూ పూజలు జరిగాయి. మహిళలు వారి ఇళ్ళలో వరలక్ష్మీ చిత్రపటాలు, విగ్రహాలను ఉంచి వేదపండితుల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. వనితాక్లబ్ జిల్లా కార్యదర్శి ఇస్సా నాగలక్ష్మి ఇంట వ్రతపూజలు ఘనంగా జరిగాయి. ముత్తయిదువులకు వాయినాలందించారు.

## వక్రతుండ "క్యాప్సికమ్"...!



చౌడేపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త

మసాలా కూరల్లో ఉపయోగించే క్యాప్సికంకు వినాయకుని తొండం కల్గి అందరినీ అబ్బుర పరుస్తోంది. మేకలచిన్నేపల్లిలోని కొండూరు తులసి ఇంటగల వినాయక క్యాప్సికం అందరినీ ఆకట్టుకొంది.

## కాణిపాకంలో ఘనంగా వరలక్ష్మీవ్రతం

కాణిపాకం, ఆగస్టు 5 ప్రభాతవార్త:



కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి ఆలయంలో శుక్రవారం శ్రావణ వరలక్ష్మీవ్రతంను శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రావణమాసంలో శుక్రవారం వచ్చే వరలక్ష్మీవ్రతంను మహిళలు అత్యంత ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీ. ఈమేరకు కాణిపాకం దేవస్థానం అను బంధ ఆలయమైన శ్రీదేవి భూదేవి సయితవరదరాజస్వామివారి ఆలయంలో అర్చకులు ఈవ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలోని మండపంలో లక్ష్మీదేవి ప్రతిమను ప్రతిష్టించి అలంకరించి శాస్త్రోక్తంగా వ్రతాన్ని ఆచరించి శ్రీవరలక్ష్మీవ్రతంకథ మహత్యమును భక్తులకు వివరించి తీర్థ,ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది, కాణిపాకం పరిసర గ్రామాలకు చెందిన మహిళా భక్తులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కుప్పంరూరల్, ఆగస్టు 5 ప్రభాతవార్త :

132/33 కెవి కుప్పం విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా కుప్పం, గుడుపల్లె మండలాల్లో గల పన్నెండు 33-11కెవి విద్యుత్ సబ్‌స్టేషన్లలో శనివారం ఉదయం 10గంటలనుంచి సాయంత్రం 4గంటలదాకావిద్యుత్‌అంతరాయంఉంటుందని రెస్కో ఎడిఇ ప్రభాకర్ తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు.

# గూడూరు డివిజన్

సూళ్లూరుపేట, కోట, వెంకటగిరి, బాలాయపల్లి దొరవారిసత్రం,

## తల్లి పాలు బిడ్డకు అమృతంతో సమానం

వెంకటగిరి రూరల్, ఆగస్టు 5 ప్రభాతవార్త:



పుట్టిన బిడ్డకు తల్లి పాలు అమృతం తో సమానం అని అదే విధంగా ముర్రుపాలు లో అనేక ఔషద గుణాలు ఉన్నయని వెంకటగిరి ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ సిడిపిఓ షంసాద్‌బేగం అన్నారు. శుక్రవారం ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు సందర్భంగా వెంకటగిరి అంగన్‌వాడి ప్రాజెక్టు పరిధిలోని అన్ని అంగన్‌వాడి కేంద్రాలల్లో తల్లి పాలు వారోత్సవాలు ఆగస్టు 1 నుంచి 7వ తేది వరకు ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి సిబ్బంది ఆసుపత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.

## బిసి బాలురు గురుకుల పాఠశాలకు దరఖాస్తులు చేసుకోవాలి

వెంకటగిరిరూరల్, ఆగస్టు 5 ప్రభాతవార్త:

వెంకటగిరి పట్టణంలోని స్థానిక పాత విశ్వోదయ డీగ్రీ కళాశాల ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసినమహాత్మజ్యోతిబాపూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతల సంక్షేమ బిసి గురుకుల పాఠశాల(బాలుర)కు 5వ తరగతి నుంచి 8వతరగతి వరకు చేరేందుకోసం విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని బిసి బాలురు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ జె.వి.పాండురంగయ్య శుక్రవారం తెలియజేశారు.

## జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం : మహిళ మృతి

తడ, ఆగస్టు 5 ప్రభాతవార్త :



తడకు సమీపంలోని శ్రీసిటీ జీరో పాయింట్ వద్ద గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు గాయపడగా, వారిలో ఒకరు శుక్రవారం మృతిచెందారు. పోలీసుల కథనం మేరకు, వరదయ్యపాలెం మండలం మత్తేరిమిట్ట గ్రామానికి చెందిన ఎం.రమణమ్మ (56), కారణి వసంతలు తడలోని ఒక పరిశ్రమలో పనిచేస్తున్నారు. వీరు ఆటో కోసం ఎదురు చూస్తూ ఆలస్యం కావడంతో అదే గ్రామానికి చెందిన కటారి జడేంద్రతో కలిసి మోటార్ సైకిల్‌లో వెళుతుండగా రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. శ్రీసిటీ మలుపు వద్ద తడ వైపు వస్తున్నఒక కారు వేగంగా వచ్చి ఢీ కొనడంతో మోటార్‌సైకిల్‌లో వస్తున్న ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. వీరినిమొదటశ్రీసిటీ ఆసుపత్రిలో చికిత్స చేసి అనంతరం మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలించారు. వీరిలో ఎం.రమణమ్మ మృతిచెందినట్లు ఆమె కుమార్తె శుక్రవారం పోలీసులకు సమాచారం అందించారు.

## పాములకాల్వ తీరంలో రైతులతో సమావేశమైన అధికారులు

తడ, ఆగస్టు 5 ప్రభాతవార్త :



తడ మండలంలోని పాములకాల్వ సమీప గ్రామాల్లో భారీవర్షంతో వరిపంట నష్టపోయిన రైతులను శుక్రవారం మండల వ్యవసాయ అధికారులు కలిసి మాట్లాడారు. ఎంఏవో జ్యోతిర్మయి తమ సిబ్బందితో వెళ్లి దెబ్బతిన్న పంటను పరిశీలించారు. ఇప్పటికే ఈ గ్రామాల్లో పంట నష్టం గురించి ప్రాథమికంగా అంచనాలు వేశామని, రెండు మూడురోజుల్లో రైతుల వారీగా వివరాలు ప్రకటిస్తామని ఎంఏవో చెప్పారు. శుక్రవారం కూడా ఈ గ్రామాల్లో వర్షం జల్లులుగా కురుస్తున్న కారణంగా వర్షం ప్రభావం తగిలితే రైతులకు మరింత నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆమె పేర్కొన్నారు. మాంబట్టు ఆర్‌బీకే పరిధిలోని పలు గ్రామాల్లో వర్షం ప్రభావం ఎక్కువగానే ఉందని, పంట పడిపోయి నీళ్ల ప్రవహిస్తే మొలకలు వచ్చే ప్రమాదం ఉందని అభిప్రాయపడ్డారు. అయితే ఇక్కడ అధికారులు ఉప్పునీటి ద్రావణాన్ని వరి కంకులపై పిచికారి చేయమని చెప్పినా అది సాధ్యం కాదని పేర్కొంటున్నారు. మొత్తంమీద ఏపుగా పెరిగిన పంట వర్షం కారణంగా దెబ్బతిని రైతులు నష్టపోయినట్లు అధికారులు గుర్తించారు.

## పలు ఆలయాలలో వైభవంగా వరలక్ష్మీ వ్రతం

చిల్లకూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త :



మండలంలోని తూర్పు కనుపూరు గ్రామంలో వెలసియున్న ముత్యాలమ్మ అమ్మవారి సన్నిధిలో, కలవకొండ గ్రామంలో వెలసియున్న లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయంలో కూడా శ్రావణ మాసం రెండోవ శుక్రవారం సామూహిక వరలక్ష్మీవ్రతం అత్యంత భక్తి శ్రద్దలతో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వరలక్ష్మీ అమ్మవారికి సామూహిక కుంకుమ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో కుంకుమార్చన కార్యక్రమానికి ఉభయకర్తలుగా నెల్లూరు శ్రీనివాసులు లీలావతి, ఉడతా శ్రీనివాసులు, సుభాషిణి, ఉడతా వెంకటేశ్వర్లు విజయమ్మదంపతులువ్యవహారించారు. ఈకార్యక్రమంలోఆలయమాజీచైర్మన్‌వేమారెడ్డి మురళీమోహన్‌రెడ్డి, ఇఓ నవీన్‌కుమార్ ఆలయ సిబ్బంది కందల ఆనంద్ సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## అరవపాళెంలో ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడుకలు

అరవపాళెం (చిట్టమూరు), ఆగస్టు 5, ప్రభాతవార్త:



ప్రభుత్వం తలపెట్టిన ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా

అరవపాళెం రైతు భరోసా కేంద్రంలో శుక్రవారం సర్పంచు నల్లారెడ్డి రాజేష్‌రెడ్డి, పొలంబడి రైతులతో వ్యవసాయ సలహా కమిటీ సమావేశం జరిగింది. స్థానిక వ్యవసాయ సహాయకులు సునంద ఆధ్వర్యంలో జరిగిన వ్యవసాయ సలహా కమిటీ సమావేశానికి ఏఏబీ సభ్యులతో పాటు పలువురు రైతులు హాజరై 2022 రబీ ప్రణాళికాపై చర్చించారు. ఇందులో భాగంగా ఈ నెల 1 నుంచి 15వ తేదీ వరకు ఏఏబీ సభ్యులు, పొలంబడి రైతులు జాతీయ జెండాలను చేతపట్టారు. అనంతరం వ్యవసాయ సహాయకులు సునంద జాతీయ జెండా విశిష్టతను సభ్యులకు వివరించి కార్యాలయం ముందు జాతీయ జెండాను ఎగురవేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఏబీ సభ్యులు, చైర్మన్‌తో పాటు సర్పంచు రాజేష్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి గురవయ్య, కరుణాకర్‌రెడ్డి, పొలంబడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సిద్దవరం సొసైటీకి ఉత్తమ పురస్కారం

కోట, ఆగస్టు 5 ప్రభాతవార్త :



కోట మండలం సిద్దవరం సొసైటీకి ఉత్తమ పురస్కారం లభించింది. ఆ మేరకు ఈ పురస్కారాన్ని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి చేతుల మీదుగా సిద్దవరం సొసైటీ ఛైర్మన్ పాదర్తి రాధాకృష్ణారెడ్డి, సీఈవో శ్రీనివాసులు అందుకున్నారు. విజయవాడలోని ఎంవీవీ విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర ఆప్కాబ్ ఎండీ శ్రీనాథరెడ్డి ఆధ్వర్యంలో ఈ పురస్కారాన్ని అందుకున్నారు. బ్రాంచి మేనేజర్ సత్యవతి, సహకార సంఘ సీఈవోలు, బ్యాంకు ఉద్యోగులు తదితరులు సొసైటీ ఛైర్మన్ రాధాకృష్ణారెడ్డిని, సీఈవో శ్రీనివాసులును అభినందించారు.

## రేషన్ చిరునామా మార్చుకోవచ్చు

కోట, ఆగస్టు 5 ప్రభాతవార్త :

రేషన్ కార్డుల్లో చిరునామా మార్పు కోసం చాలారోజులుగా ప్రజలు సచివాలయాలు, తహశీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. మార్పు కోసం అనేకమంది వినతులు అందజేసి ఉన్నారు. ఎట్టకేలకు దీని కోసం ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో కార్డుదారుల ఇక్కట్లు తీరనున్నాయి. చాలామంది రేషన్‌కార్డుదారులు అద్దె ఇళ్లలో ఉండేవారు. వీరు తరచూ ఇల్లు మారడం, ఇక మండలం నుంచి మరో మండలానికి ఉపాధి నిమిత్తం వెళ్లేవారు. ఈ క్రమంలో కార్డుల్లో చిరునామా మార్చుకోడానికి అవకాశం లేకపోవడంతో ప్రధానంగా ప్రభుత్వ పథకాలు పొందలేక తీవ్ర ఇబ్బందులు పడేవారు. దీనిపై ఇప్పటికే సచివాలయాల్లో, తహశీల్దార్ కార్యాలయాల్లో తమ ఇంటి చిరునామా మార్పు కోసం అర్జీలు సైతం అందజేసి ఉన్నారు. వీరందరూ వేయికళ్లతో చిరునాము మార్పుల కోసం ఎదురు చూస్తున్నారు.

## భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం

సూళ్లూరుపేట, ఆగస్టు 5 ప్రభాతవార్త :



శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకొని పట్టణంలోని శ్రీమద్వేంకట రామమూర్తి దేవస్థానంలో నిర్వహించారు. మహిళా భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని వరలక్ష్మీ వ్రతాన్ని శాస్త్రోక్తంగా చేసుకున్నారు. అలాగే పట్టణంలోని వివిధ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ ఇళ్లలో కలశాన్ని పెట్టుకొని వరలక్ష్మీ వ్రతాన్ని జరుపుకున్నారు.

## ఎంఆర్‌పీఎస్ ధర్నా

సూళ్లూరుపేట, ఆగస్టు 5 ప్రభాతవార్త :




ఎస్సీ వర్గీకరణ చేయడంలో కేంద్రప్రభుత్వం అవలంబిస్తున్న విధానాన్ని నిరసిస్తూ ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు స్థానిక ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పీఎస్ నాయకులు గోవిందు వాసు మాదిగ మాట్లాడుతూ 29 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ చేపట్టకుండా ప్రభుత్వాలు జాప్యం చేస్తున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజబాబు, మురళీ, మాసారం చెంగమ్మ, సురేష్, మంగలపూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఈబీ దాడుల్లో పట్టుబడిన వాహనాలు వేలం

సూళ్లూరుపేట, ఆగస్టు 5 ప్రభాతవార్త :

స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారుల ఆధ్వర్యంలో పట్టుబడిన వాహనాలను శుక్రవారం స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో వేలంపాటలు నిర్వహించారు. 25 వాహనాలకు ప్రభుత్వం నిర్ణయించిన ధర మూడు లక్షల 24 వేల రూపాయలకు గాను 5 లక్షల 86 వేల రూపాయలు, జీఎస్టీ కింద 77 వేల700 రూపాయలు ఆదాయం లభించింది. మొత్తం అబ్‌సెట్ వాల్యూ 81.2 శాతం అధికంగా వచ్చినట్లు ఎస్ఈబీ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సూర్యనారాయణ తెలిపారు. తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి, అడిషనల్ ఎస్పీ సుప్రజ, ఎస్ఈబీ సూపరింటెండెంట్ రవికుమార్‌ల ఆదేశాలతో ఈ వేలం పాటలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

## ట్రాన్స్‌ఫార్మర్ వద్ద పొంచి ప్రమాదం



- పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు

దొరవారిసత్రం, ఆగస్టు 5 ప్రభాతవార్త :

ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ప్రమాదం పొంచి ఉన్నా సంబంధిత విద్యుత్ శాఖఅధికారులుపట్టించుకోవడంలేదనిప్రజలుఆందోళన చెందుతు న్నారు. మండల పరిధిలోని ఆనేపూడి, కొత్తపల్లి, నెల్లూరుపల్లి, నెలబల్లి, పోలిరెడ్డిపాలెం, ఎన్ఎం అగ్రహారం తదితర గ్రామాల్లో సింగల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ ట్రాన్స్‌ఫార్మర్లకు ఫ్యూజ్ క్యారియర్లు చేతికి అందే ఎత్తులో పెట్టడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశముందని ప్రజలు చెప్తున్నారు. దీనికితోడు ట్రాన్స్‌ఫార్మర్ల ఫ్యూజ్ క్యారియర్ల వద్ద ముళ్లపొదలు అల్లుకొని గాలి తీస్తే విద్యుత్ ఫ్యూజులు ఎగిరిపోయి అంధకారం నెలకొంటోంది. అయినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు. దీనిపై అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

## బంగారు కిరీటానికి ఐదు లక్ష రూపాయల విరాళం

వెంకటగిరి, ఆగస్టు 5 పభాతవార్త :



వెంకటగిరి గ్రామశక్తి పోలేరమ్మకు బంగారు కిరీటం, ఆభరాణాల తయారికి జిఎన్ఆర్ సోషల్ సర్వీస్ ట్రస్టు చైర్మన్. టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంగోటి నాగేశ్వరరావు లక్ష రూపాయల విరళాన్ని ఆలయం ట్రస్టు బోర్డు చైర్మన్ గొల్లగుంట మురళీకృష్ణ. ఈఓ శ్రీని వాసుల రెడ్డికి అందజేశారు.

## రైతులు రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలి : ఎడిఎ

వెంకటగిరి, ఆగస్టు 5 పభాతవార్త :

రైతుల మానవుని కి హని కలిగించే రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని ఎడిఎ ఎం నాగార్జున సాగర్ తెలిపారు. శు౦రకవారం నాడు పెట్లూరులో డాక్టర్‌వైఎస్ఆర్ పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయనమాట్లాడుతూ రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించా లని తెలిపారు. రసాయన ఎరువులవల్ల పొలంకూడ తన స్వరూపాన్ని కోల్పోతుందన్నారు. సమావేశంలోఎఒ సుజాత, ఎఇఒ రామ్మోహన్,

## ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానం చేయాలి

వెంకటగిరి, ఆగస్టు 5 పభాతవార్త :

ప్రతి ఒక్కరు ఓటర్లు గుర్తింపు కార్డుకు ఆదార్ నంబర్ అనుసంధానం చేయించుకోవాలని ఎన్నికల డిటి అర్చన తెలిపారు. శుక్రవారం నాడు మండల పరిషత్ కార్యలంలో పలురాజకీయ పార్టీ నాయకులతో ఆమె సమావేశం నిర్వహించారు. సమావేశంలో టిడిపి నేతలు పి రాజేశ్వరరావు, కెవికె ప్రసాద్ నాయుడు, పి చంద్రమౌళిరెడ్డి, తదితర పార్టిల నేతలు పాల్గొన్నారు.

## ఉపాధిలో మహిళలకు ప్రాధాన్యం..యూప్‌లో పనుల నమోదు

కోట, ఆగస్టు 5 ప్రభాతవార్త :

ఉపాధి హామీలో మహిళలకు ప్రాధాన్యం కల్పించడతో పాటు అవినీతికి తావు లేకండా కేంద్ర ప్రభుత్వం కొత్త విధానాన్ని అందుబాటులో కి తీసుకొచ్చింది. గతంలో మేట్‌లు, క్షేత్ర సహాయకులు ఉపాధి పనులకు వచ్చిన కూలీల సంతకాలు, వేలిముద్రలు తీసుకొని సంబంధిత వెబ్ సైట్‌లో ఆప్‌లోడ్ చేసేవారు. ఈక్రమంలో తక్కువ మంది పనికి వచ్చినా ఎక్కువ మంది హజరైనట్లు చూపి అవినీతికి పాల్పడిన ఘటనలు అనేకం వెలుగు చూశాయి. ఇటువంటి అక్రమాలకు చెక్ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఎస్ఎంఎంఎస్(నేషనల్ మొబైల్ మోనటరింగ్ సిస్టం ) మొబైల్ యూప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది.

**ఆర్థికాభివృద్ధికి దోహదం:** జిల్లావ్యాప్తంగా ఉపాధి పనులకు పురుషులతో పాటు మహిళలు అదే సంఖ్యలో హాజరవుతున్నారు. మహిళల ఆర్థికాభివృద్ధి కి దోహదపడేలా వారిని మేట్లుగా నియమించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఒక మేట్‌కు 50 జాబ్‌కార్డులు కేటాయించారు. 100నుంచి 150 మంది కూలీలలకు నిత్యం పని కల్పించడం, వారి హజరు, కొలతలు నమోదు చేయడం వారి విధి.

**ఎన్ఎంఎంఎస్‌యూప్ ద్వారా :** గతంలో క్షేత్ర సహాయకులు నమోదు చేసిన హజరును బ్లూప్రాగ్ వెబ్ సైట్‌లోనమోదుచేసేవారు. నూతనవిధానం ప్రకారం పని ప్రదేశంలోనే ఎన్ఎం ఎంఎస్ మొబైల్ యూప్‌లో కూలీలనమోదుచేస్తున్నారు. పని ప్రదేశంలోఉదయం, మధ్యాహ్నం, రెండుఫోటోలనుతీసియూప్‌లో అప్‌లో

**అక్రమాలకు అడ్డుకట్ట:** ఎస్ఎంఎంఎస్ యూప్ ఉపాధి హామీ పథకంలో అక్రమాలకు పూర్తి స్థాయిలో అడ్డుకట్ట పడుతుంది. మేట్లుగామహిళలకుప్రాధాన్యం కల్పించడం ద్వారా నాణ్యత ఉంటుందిని అధికారులు చెబుతున్నారు. మండలల వారీగా మేట్‌లక యూప్‌పై శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

# పుత్తూరు ద్రౌపదీ బ్రహ్మోత్సవాలల్లో స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలు

**పుత్తూరురూరల్, ఆగస్టు 5 ప్రభాతవార్త:**
పుత్తూరులో ద్రౌపదీదేవి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం జరిగిన అర్జునుడి తపస్సు మాను కార్యక్రమంలో భక్తుల నుంచి వారికి ఎటువంటి అవరోధాలు కలగకుండా తొక్కిసాట్లు జరగకుండా 150 మంది స్కౌట్స్ అండ్ గైడ్స్ బందోబస్తు ఓ భక్తులకు సేవలు అందించారు. 7వ తేదీ మూడో రోజు ఆదివారం ఉదయం దేవాలయంలో భక్తుల క్యూ లైన్‌లను సరైన విధంగా తోపులాట లేకుండా ఇబ్బంది కలిగించకుండా భక్తులకు సేవలు అందించడం, సాయంత్రం అగ్నిగుండ ప్రవేశానికి వచ్చే భక్తులను క్యూలైన్‌లో సరైన విధంగా పంపించడం ఈ మూడు రోజుల పాటు బ్రహ్మాండమైన సేవలు స్కౌట్స్ అండ్ గైడ్స్ చేయడంలో ఈ యొక్క కార్యక్రమ నిర్వహణ స్కౌట్స్ మాస్టర్ వెంకటేశ్వరులు, జడ్పీహెచ్‌ఎస్ గేటు పుత్తూరు ఫిజికల్ డైరెక్టర్ జయదేవ్, అశోక్‌కుమార్, నరసింహులు, డిస్ట్రిక్ట్ ఇన్‌చార్జి స్కౌట్ మాస్టర్ జయరాం, స్టేట్ హెడ్ కోటర్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కమిషనర్ ఎం.ఎం.రెడ్డి, గైడ్ క్యాప్టెన్ రోజా, జడ్పీ హైస్కూలు గర్ల్స్,
జడ్పీ హైస్కూలు గేట్ పుత్తూరు, జడ్పీ హైస్కూలు తమిళ తదితర పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## మాతమ్మను దర్శించుకున్న సుధీర్‌రెడ్డి

**తొట్టంబేడు, ఆగస్టు 5 ప్రభాతవార్త :**



పూడి అరుంధతీవాడలో వెలసి ఉన్న మాతమ్మ కొలుపులో నియోజకవర్గ ఇన్‌ఛార్జి సుధీర్‌రెడ్డి అమ్మవారిని శుక్రవారం దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆయనకు మండల తెలుగు దేశంపార్టీ అధ్యక్షుడు గాలి మురళీనాయుడు స్వాగతం పలికారు. అరుంధతీవాడలో వెలసి ఉన్న మాతమ్మకు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే కొలుపులో నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జలసుధీర్‌రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని పలువురు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో చెత్తమనాయుడు, శేషమనాయుడు, శంకర్‌నాయుడు, ప్రభాకర్, చెంచయ్యనాయుడు, ప్రతాప్‌రెడ్డి, పోలూరుశ్రీనివాసులురెడ్డి, బాలాజీరెడ్డి, సుజిత్, సాగర్, వినయ్, వర్మ తదితర నాయకులు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో కర్నాటక గురూజీ

**శ్రీకాళహస్తి,ఆగస్టు 5 ప్రభాతవార :**



శ్రీకాళహస్తీశ్వరాలయానికి శుక్రవారం బెంగుళూరులోని వరమహాలక్ష్మీపీఠం పీఠాధిపతి బ్రహ్మానంద గురూజీ తన పరివారంతో స్వామి సేవకు వచ్చారు. ఆయనకు ఆలయ మర్యాదలతో దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికారు. వారికి ఆలయ మర్యాదలతో ఇఓ వికె సాగర్‌బాబు సత్కరించారు.

## ప్రపంచ ఆదివాస్ గిరిజన దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

**తిరుపతి కలెక్టరేట్, ఆగస్టు 5 ప్రభాతవార్త :**



ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవాన్ని పురస్కరించుకుని గిరిజన బంజారా జన్‌సంఘ్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ ఆదివాస్ గిరిజన దినోత్సవ పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణారెడ్డి తన కార్యాలయం లో ఆవిష్కరించారు. బైరాగిపట్టెడ సమీపంలోని గిరిజన భవన్‌లో ఈనెల 9,10వ తేదీల్లో ప్రపంచ ఆదివాస గిరిజన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు గిరిజన రాష్ట్ర బంజారా రాష్ట్రా అధ్యక్షులు మూడే హరి చౌహాన్ నాయక్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ నాయక్, నాగేంద్ర, సంతోస్ నాయక్, గిరిజన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పుట్టినరోజున పూర్వవిద్యార్థుల అభినందనలు

**తిరుపతి,ఆగస్టు 5ప్రభాతవార్త:**



ఎంత ఎత్తుకు ఎదిగినా చిన్ననాటి స్నేహితులను,పుట్టిన ఊరును మరచిపోరాదనే సామెతను నిజంచేస్తూ తిరుపతి నగరపాలకసంస్థ కార్యాలయంలో రెవన్యూ అధికారిగా పనిచేస్తున్న కె.లోకేశ్వరవర్మ బాల్యమిత్రులు చాటిచెప్పారు. శుక్రవారం వర్మ పుట్టినరోజు సందర్భంగా ఆయనతో చిన్నప్పుడు కలసి చదువుకున్న పూర్వవిద్యార్థులు అధ్యక్షుడు రఘురామ్, శ్రీకాళహస్తిదేవస్థానం బోర్డు సభ్యుడు పవన్‌జ్యోతిష్‌రెడ్డి, స్నేహితులు మధు, సతీష్ తదితరులు కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మీయసన్మానం చేశారు.

## గంగమ్మ ఆలయంలో వేడుకగా వరలక్ష్మీవ్రతం

**తిరుపతి,ఆగస్టు 5ప్రభాతవార్త:**



తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో శుక్రవారం వరలక్ష్మీవ్రతాన్ని ఆలయ అర్చకులు వేడుకగా నిర్వహించారు. శ్రావణశుక్రవారం వరలక్ష్మీవ్రతం కలసి రావడంతో గంగమ్మ ఆలయానికి భక్తులు పెద్దసంఖ్యలో విచ్చేశారు. గంగమ్మను దర్శించుకుని వరలక్ష్మీవ్రతంలో వందమంది మహిళలు పాల్గొని శాస్త్రోక్తంగా వ్రతం ఆచరించారు. 151రూపాయలు చెల్లించి వ్రతంలో పాల్గొన్న మహిళలకు వివిధ రకాల ప్రసాదాలు, పసుపుదారాలు,కుంకుమ అందించారు. ఈ కార్యక్రమంలో నగరపాలకసంస్థ మేయర్ డాక్టర్ ఆర్.శిరీష, గంగమ్మ ఆలయ ఛైర్మన్ కట్టా గోపీయాదవ్, ఆలయ ఇఓ ఎం.మునికృష్ణయ్య, ధర్మకర్తలు ధనశేఖర్, వెంకటేశ్వరరావు, కృష్ణమ్మ, భారతి పాల్గొన్నారు.

## సమతా సైనిక దళ్ నియోజకవర్గం..

### ప్రధాన కార్యదర్శిగా వి.ఆర్.మహేష్ నియామకం

**కేవీబీ పురం, ఆగస్టు 5 ప్రభాతవార్త:**



కేవీబీ పురం సత్యవేడు నియోజకవర్గ సమతా సైనిక దళ్ ప్రధాన కార్యదర్శిగా కేవీబీ పురం మండలం కళత్తూరు గ్రామానికి చెందిన వి.ఆర్.మహేష్ నియమితులయ్యారు. సమతా సైనిక దళ్ సత్యవేడు నియోజకవర్గ అధ్యక్షుడు దొరైరాజ్ అధ్యక్షతన కేవీబీ పురం మండల కేంద్రంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కేవీబీ పురం పిచ్చాటూరు, నింద్ర తదితర మండలాల నుంచి దళిత నేతలు హాజరయ్యారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సమతా సైనికులు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుధాకర్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.ఎస్.చిరంజీవి, తిరుపతి జిల్లా అధ్యక్షుడు రెడ్డెప్ప, జిల్లా కార్యదర్శి పవన్‌లు హాజరయ్యారు. సత్యవేడు నియోజకవర్గం ప్రధాన కార్యదర్శిగా మహేష్‌ను నియమిస్తూ అదే విధంగా కేవీబీ పురం మండలం ఎస్‌ఎస్‌డీ అధ్యక్షుడిగా వి.భోగి, పిచ్చాటూరు మండల ఎస్‌ఎస్‌డీ అధ్యక్షుడు రాజాదొరై, నింద్ర మండలానికి ఎస్‌ఎస్‌డీ అధ్యక్షుడు సంపత్‌ను ఏకగ్రీవంగా నియమించారు. ఏడు మండలాల్లో త్వరితగతిన కమిటీలు నియమించాలని వారు తెలిపారు. అనంతరం వారి వద్ద ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో పాతపాళెం సర్పంచ్ ప్రవీణ్‌కుమార్, కేవీబీపురం మండలం ఎస్‌ఎస్‌డీ ప్రధాన కార్యదర్శి ఆనంద్‌రావు, దళిత నేతలు రవిచంద్రన్, చల్ల ముత్తు, మోహన్‌బాబు, సురేష్, దినకర్,అనిల్, చిన్న బత్తయ్య పాల్గొన్నారు.

## మండల సమైక్య అధ్యక్షురాలుగా ధనలక్ష్మి నియామకం

**కేవీబీ పురం, ఆగస్టు 5 ప్రభాతవార్త:**
మండల సమైక్య అధ్యక్షురాలుగా సదాశివపురం పంచాయతీ వడ్డీకండ్రిగ గ్రామానికి చెందిన జి.ధనలక్ష్మి నియమితులయ్యారు. ఆర్‌డీ వైఎస్‌ఆర్ క్రాంతి పథం మండల మహిళా సమైక్య సర్వసభ్య సమావేశం మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో ఎంపీపీ రాయదుర్గం మునిలక్ష్మి నందకుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సమైక్యను 12 మందితోకార్యవర్గాన్ని ఏరియా కో-ఆర్డినేటర్ డాంగే యాదవ్ ఏర్పాటు చేశారు. వీరిలో పాలకవర్గానికి సంబంధించి ఐదు మందిని ఎన్నిక చేశారు. ఇందులో వడ్డీకండ్రిగ గ్రామానికిచెందిన ధనలక్ష్మి అధ్యక్షురాలుగా ఏకగ్రీవంగా ఎన్నిక కాగా ఉపాధ్యక్షులుగా రాగిగుంట గ్రామానికి చెందిన జి.వసుంధర, కార్యదర్శిగా ఆరే గ్రామానికి చెందిన లలిత, ఉప కార్యదర్శిగా సిద్ధమనాయుడు కండ్రిగ గ్రామానికి చెందిన ఎన్.శ్రీవిద్య, కోశాధికారిగా మిద్దికండ్రిగ గ్రామానికి చెందిన అనురాధ నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన పాలక వర్గాన్ని పలువురు అభినందించారు. అధ్యక్షురాలు జి.ధనలక్ష్మి మాట్లాడుతూ మండల సమైక్య అభివృద్ధి కొరకు సాయిశక్తుల కృషి చేస్తానని ఆమె తెలిపారు.



## కాలేపల్లిలో ద్రౌపధి అమ్మవారికి ప్రత్యేక పూజలు

**రాచంద్రాపురం, ఆగస్టు 5 ప్రభాతవార్త:**
ఎన్‌ఆర్ కమ్మపల్లిలో జరుగుతున్న మహాభారత ఉత్సవాలలో భాగంగా శుక్రవారం కాలేపల్లిలో ద్రౌపధి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంపిటిసి మంజుల సిద్దారెడ్డి ఆధ్వర్యంలో వివిధ రకాల పుష్పాలతో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ గావించారు. అనంతరం మేళతాళాలు, డప్పుల వాయిద్యాల నడుమ గ్రామవీధులలో ఊరేగించారు. అమ్మవారికి భక్తులు నారికేళ కర్పూర నీరాజనాలతో మొక్కులు తీర్చుకున్నారు.

## అలరించిన తపస్సుమాను వన మహోత్సవం

**రేణిగుంట, ఆగస్టు 5 ప్రభాతవార్త:**



రేణిగుంట మండలం దిగువ మల్లవరం అరుంధతివాడలో కొలువు తీరిన శ్రీశ్రీశ్రీ రేణుకా మాత 60వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ భార్గవరాముని ముగ్గు, తపస్సు మాను వన మహోత్సవం, పరశురాముని యుద్ధం, కంచేటి బాణాల ప్రయోగం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగాయి. వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. పులివెందుల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ భాస్కర్‌రెడ్డి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. బ్రహ్మోత్సవ నిర్వాహకులు మర్దాల రవిబాబు, చిన్నయ్య, చెంగయ్య, రమేష్, సుబ్రహ్మణ్యం తదితరులు ఆయనకు ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేసి శాలువతో ఘనంగా సత్కరించారు.

## మహిళలకు వాయనాలందించిన ఎంఎల్‌ఏ సతీమణి

**శ్రీకాళహస్తి,ఆగస్టు 5 ప్రభాతవార్త :**



శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ప్రసన్న వరదరాజస్వామి ఆలయంలో శుక్రవారం నిర్వహించిన శ్రావణ లక్ష్మీ' సామూహిక వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న శాసనసభ్యుడు బియ్యపు మధుసూధ నరెడ్డి సతీమణి బియ్యపు వాణి హాజరైన మహిళలకు దేవస్థానం తరఫున వాయనాలందించారు.దేవస్థానం ఏర్పాటు చేసిన పసుపు కుంకుమ,పసుపు దారం,స్వామి అమ్మవార్ల ప్రసాదాలను మహిళలకు అందించారు.

## జమియతుల్ ఉలమచే సేవా కార్యక్రమాలు

**శ్రీకాళహస్తి, ఆగస్టు 5 ప్రభాతవార్త :**



శ్రీకాళహస్తి పట్టణంలోని జమియతుల్ ఉలమ సారథ్యంలో భారీ ఎత్తున సేవా కార్యక్రమాల్ని నిర్వహి స్తు న్నారు. ప్రతి నెల కొందరు నిరుపేదలను గుర్తించి వారికి నిత్యావసర సరకులు అందిస్తూ ఆదుకుంటున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్,పాలు అందించారు. జియతుల ఉలమ నాయకులు ముఫ్తీనయిం సాహెబ్ సారథ్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కార్యక్రమాల్లో పట్టణ వైకాపా మైనారిటి నాయకులు గోరా జామియా మస్‌జిద్ ముతవల్లి అక్రం సాహెబ్, ఉలమా కార్యదర్శి అబ్దుల్ కలామ్, మౌలానా హాఫీజే ఖుర్ ఆన్ రేహాన్ సాహెబ్, నూర్‌మస్‌జిద్ కు చెందిన ఎస్ ఆర్ రఫీ,మౌలాన ఆలీ, హుమాయూన్, మహమ్మద్ అబ్దుల్, వహీద్, నసీర్,సుల్తాన్, ఖాజామోహిద్దీన్,నూరుల్లా పఠాన్ తదితరులు పాల్గొన్నారు

## ధనలక్ష్మిదేవిగా ముత్యాలమ్మ అమ్మవారి దర్శనం

**శ్రీకాళహస్తి, ఆగస్టు 5 ప్రభాతవార్త :**





శ్రావణ శుక్రవారం సందర్భంగా పట్టణంలోని ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో వెలసిన అమ్మవారికి ధనలక్ష్మిదేవిగా అలంకరించారు. అమ్మ వారికి కొత్త రెండువేలు, ఐదువందలు, రెండువందలు, వందరూపాయలు నోట్లుతో ఆలయ అర్చకులు బండారు పరమేశ్వరయ్య అమ్మవారికి నోట్లతో విశేషాలంకరణ చేపట్టారు.

## తొట్టంబేడు పంచాయతీలో పారిశుధ్య పనులు

**తొట్టంబేడు, ఆగస్టు 5 ప్రభాతవార్త :**



తొట్టంబేడు గ్రామ పంచాయతీ చిలకావారికండ్రిగ, శాంతారాంనగర్ కాలనీల్లో వీధుల్లో రోడ్లు అద్వాన్నంగా ఉండడంతో ఎంఎల్‌ఏ బియ్యపు మధుసూధన్‌రెడ్డి ఆదేశాలతో మండల ఇన్‌ఛార్జి బియ్యపు పవిత్రారెడ్డి సూచనలతో వీధుల్లో గ్రావెలింగ్ మరియు పారిశుధ్య పనులు నిర్వహించారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందువల్ల పూడిపోయిన కాలువల్లో పూడికతీస్తున్నారు. వీధుల్లో బ్లీచింగ్‌పౌడర్ చల్లడంతో పాటు ప్రజలను కూడా ఇంటిముందు మురుగునీరు నిల్వలేకుండా చూడాలని కోరుతున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కె.సుబ్రమణ్యం, పంచాయతీ కార్యదర్శి ప్రకాష్, పలువురు పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## చియ్యవరంలో భూసమస్యను పరిష్కరించండి

**తొట్టంబేడు, ఆగస్టు 5 ప్రభాతవార్త :**



చియ్యవరంలో నివసిస్తున్న పంగూరు ధనమ్మ సర్వేనంబర్ 1-4బి గల భూమిని సాగుచేసుకుంటున్నారని ప్రభుత్వ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టా ఇవ్వలేదని రాష్ట్ర యానది సంఘం అధ్యక్షులు చందమామలకోటయ్య అన్నారు. ఈసందర్భంగా కోటయ్య మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మరియు జెఏసి కమిటీ ఉపాధ్యక్షులు టి.శ్రీనివాసులుకు తెలియజేశారు. ఈవిషయమై భూమిని పరిశీలించామని గతంలో నెల్లూరు జిల్లాకు చెందిన కొందరు సాగు చేసుకుంటున్నారని వారి నుంచి భూమిని ధనమ్మకు ఇవ్వడం జరిగిందన్నారు. అయితే నెల రోజుల నుంచి కొందరు ధనమ్మ సాగుచేసుకుంటున్న భూమి తమదే అని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు తెలిపారు. వెంటనే రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించి ధనమ్మకు భూమిని అప్పగించాల్సిందిగా డిమాండ్ చేశారు.

# కాణిపాకం దేవాలయ కుంభాభిషేకానికి ఆహ్వానం

**శ్రీకాళహస్తి, ఆగస్టు 5 ప్రభాతవార్త :**
కాణిపాకం నందు వెలసి ఉన్న స్వయంభువెలసి ఉన్న వరసిద్ధివినాయకస్వామి ఆలయ మహాకుంభాభిషేకానికి శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులుతో ధర్మకర్తల మండలి సభ్యులు కాణిపాకం ఆలయ ఛైర్మన్ అగరం మోహన్‌రెడ్డి, ఏఈవో విద్యాసాగర్ మరియు వేదపండితులు అధికారులు ఆహ్వానపత్రికను అందించి



కుంభాభిషేకానికి ఆహ్వానించారు.
అనంతరం కాణిపాకం ఛైర్మన్ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఈనెల 21న కుంభాభిషేక మహోత్సవం వైభవంగా జరగనుందని ఎంఎల్‌ఏ బియ్యపు మధుసూధన్‌రెడ్డి, మరియు దేవాలయ ధర్మకర్తల మండలిని ఆహ్వానించామన్నారు. కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు మహేందర్‌రెడ్డి, సుమతి, మున్నారాయల్, జయశ్యాం తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## పజలు అష్టఐశ్వర్యాలతో వర్ధిల్లాలి

**తిరుపతి,ఆగస్టు 5ప్రభాతవార్త:**



తాతయ్యగుంట గంగమ్మ ఆశీస్సులతో ప్రజలు అష్టఐశ్వర్యాలతో వర్ధిల్లాలని బిజెపి సాంస్కృతిక విభాగం కన్వీనర్ గుండాల గోపీనాథరెడ్డి తెలిపారు. వరలక్ష్మీవ్రతం పర్వదినం సందర్భంగా శుక్రవారం ఉదయం అమ్మవారి ఆలయంలో జరిగిన వరలక్ష్మీవ్రతంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు ఆలయంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అక్కినపల్లి మునికృష్ణయ్యయాదవ్, తొండమనాడు సుబ్రమణ్యంరెడ్డి, విజయకుమార్‌రెడ్డి, సురేష్,వాసుస్వామి, ఆనంద్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**పుత్తూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త :**



పట్టణంలోని బైపాస్ రోడ్డులో శుక్రవారం ఉదయం ద్విచక్ర వాహనంపై రోడ్డు దాటుతుండగా లారీ ఢీకొన్ని ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన జరిగింది. గేట్‌పుత్తూరు కొత్తవీధికి చెందిన మరమగ్గ కార్మికుడు దామోదరం (46) రోడ్డు దాటడానికి ప్రయత్ని స్తుండగా చెన్నై వైపు నుంచి వస్తున్న లారీ ఢీకొంది. దీంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. ఇతనికి భార్య, నలుగురు పిల్లలున్నారు. ఎస్‌ఐ వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విజయ్ సంప్లాకు గుండాల గోపినాథ్‌రెడ్డి ఘన వీడ్కోలు

**తిరుపతి కలెక్టరేట్, ఆగస్టు 5 ప్రభాతవార్త :**



ఒక రోజు పర్యటన నిమిత్తం తిరుపతికి వచ్చి పనులు ముగించుకుని తిరుగు ప్రయాణమైన జాతీయ ఎస్సీ కమిషన్ ఛైర్మన్ విజయ్ సంప్లాకు బీజేపీ జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ గుండాల గోపినాథ్‌రెడ్డి ఘన వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ధార్మిక సెల్ జిల్లా కన్వీనర్ అక్కినపల్లి మునికృష్ణయాదవ్, బీజేపీ నాయకులు రాజేంద్ర, శ్రీహరిరావు, తొండమనాడు సుబ్రమణ్యంరెడ్డి, మల్లారపు రవిప్రసాద్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వరలక్ష్మి వ్రతం

**పుత్తూరురూరల్, ఆగస్టు 5 ప్రభాతవార్త:**
పుత్తూరు పట్టణ మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో వరలక్ష్మి వ్రతం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో పలు గృహాల్లో మండపం ఏర్పాటు చేసి లక్ష్మీదేవి పూజలు చేపట్టారు. పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో కూడా ఘనంగా నిర్వహించారు. మహిళలు పాల్గొని వారికి మంగళ హారతి ఇచ్చి తోరణాలు కట్టుకుని మొక్కులు తీర్చుకున్నారు.

## శ్రీ ఉగ్ర నరసింహస్వామిని శాంత పరచిన శ్రీ చెంచులక్ష్మి



**రేణిగుంట, ఆగస్టు 5 ప్రభాతవార్త:**
శ్రీ ఉగ్ర నరసింహస్వామిని శాంతపరచి ప్రళయం రాకుండా కాపాడడం కోసం శ్రీ చెంచులక్ష్మి ఉద్భవించిందని జబ్బార్ చారిటబుల్ ట్రస్టు పౌండర్, కళా ప్రేమికుడు ఫరీద్ బాబా అన్నారు. నారాయణవనం మండలం నారాయణవనానికి సమీపంలోని కొలువుతీరిన శ్రీశ్రీశ్రీ చెంచులక్ష్మి జాతరలో భాగంగా రేణిగుంటకు చెందిన ఫరీద్ బాబా శ్రావణ శుక్రవారం పర్వదినాన్ని పురస్కరించుకుని సతీ సమేతంగా అమ్మతల్లిని దర్శించుకున్నారు.

## ఘనంగా పీర్ల స్థాపన

**రేణిగుంట, ఆగస్టు 5 ప్రభాతవార్త:**



రేణిగుంట పట్టణం మిరియాల బాబా గౌసియా ఆశ్రమంలో మొహరం మాసాన్ని పురస్కరించుకుని పీర్లను ప్రతిష్టించారు. ఆగస్టు 4వ తేదీ గురువారం నుంచి 9 తేదీ మంగళవారం వరకు ఘనంగా పీర్ల పండుగను నిర్వహిస్తున్నారు. గౌసియా ఆశ్రమ చారిటబుల్ ట్రస్టు చైర్మన్, ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ మషాయక్ అసోసియేషన్ తిరుపతి జిల్లా కార్యదర్శి ఖ్వాజా జుబేర్ హయాత్ ఖాదరీ మాట్లాడుతూ పీర్లు ధర్మస్థాపన కోసం చేసిన ప్రాణ త్యాగానికి చిహ్నంగా పండుగను అభివర్ణించారు. ఈ ఐదు రోజుల పాటు పెద్ద సంఖ్యలో కుల మతాలకు అతీతంగా భక్తులు పీర్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. కార్యక్రమంలో గౌసియా ఆశ్రమ చారిటబుల్ ట్రస్టు ట్రస్టీలు, ఆశ్రమ హిందూ ముస్లిం భక్తులు పాల్గొన్నారు.

## పీర్లచావిడి స్థల ఆక్రమణపై పోలీసులకు ఫిర్యాదు

**చంద్రగిరి, ఆగస్టు 5 ప్రభాతవార్త:**



స్థానిక కొత్తపేటలోని రహమానియా మసీదు ఎదురుగా గల స్థల ఆక్రమణపై శుక్రవారం మస్లీమ్ మత పెద్దలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గతంలో ఇక్కడ పీర్ల పండుగ (మొహ్రారం) జరుపుకునే వారనీ, కాల క్రమంలో అది నిలిచిపోవడంతో ఈ స్థలాన్ని గురుమూర్తి అనే వ్యక్తి ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నట్లు వివరించారు. ఆక్రమణకు సంబంధించి గతంలో పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందనీ, అప్పట్లో 145 సెక్షన్ విధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముతవల్లీ బహార్, ఎస్.మస్తాన్, ఖాదర్ భాషా కాలేషా, మునీర్, మునవర్ భాషా, చిన్న మస్తాన్, మహ్మద్ హనీఫ్, అన్సర్, ఆరీఫ్, సల్మాన్, అమన్, రహమతుల్లా, త ి ద త ి ర ు ల ు పాల్గొన్నారు.

**SRIKALAHASTI MUNICIPALITY**
**'e' PROCUREMENT- Tender NOTICE**
**Commissioner, Srikalahasti Municipality**
has invited tenders for the 19 works vide **Tender Notice**
**NIT No.27 to 29&34 to 48/2022-23, Dated: 05.08.2022**
**with an estimated Cost of Rs. 57.75 lakhs**
The Municipal Commissioner is empowered either cancellation/ postpone/ modification of the Tenders, Further Details can be seen at Office Notice Board and 'e'Procurement Market place @ http:// tender.apeprocurement.gov.in
**Sd/- B.Balaji Naik, Commissioner, Srikalahasti Municipality**

